# సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయం

■ **బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి**

చిన్నంబావి, నవంబర్ 22 : రాష్ట్రంలో సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారని ఆయనకు అండగా నిలబబి కొల్లాపూర్‌పై గులాబీ జెండా ఎగరేయాలని కొల్లాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని వెలగొండ, మియాపూర్, గడ్డబస్వాపురం, బెక్కెం గ్రామాల్లో రాష్ట్ర బీఆర్ఎస్ నాయకుడు రంగినేని అభిలాష్‌రావు, డాక్టర్ విజయ్‌కుమార్, బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాలకు చేరుకున్న ఎమ్మెల్యే బీరానికి ప్రజలు డప్పు, వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దగా పడ్డా తెలంగాణను ఆంధ్రా పాలకుల నుంచి కొట్లాడి సాధించుకున్నామని, తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి సీఎం కేసీఆర్ సారథ్యంలో రాష్ట్రంలోని సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. సీఎం కేసీఆర్, వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సహకారంతో కొల్లాపూర్ ఎమ్మెల్యేగా తాను గెలిచిన నాటి నుంచి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్నానని, ఎన్నో నిధులు తీసుకువచ్చి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. నియోజకవర్గంలోని గ్రామాలో తాను చేసిన అభివృద్ధి పనులు కండ్లముందే కనిపిస్తున్నాయని, ప్రగతిని చూసి మరోసారి ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సోమేశ్వరమ్మ, జెడ్పీటీసీ వెంకట్రామమ్మ, సర్పంచులు శ్రీదర్‌రెడ్డి, మధు, రామస్వామి, శివమ్మ, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



గడ్డబస్వాపూర్ ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

## బీరంను భారీ మెజార్టీతో గెలిపించాలి



దవాజీపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు ఠాకూర్ తదితరులు

పాన్‌గల్, నవంబర్ 22: నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఠాకూర్ నాయక్, మాజీ జెడ్పీటీసీ రాంమ్మూర్తి నాయుడు, ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి, సింగిల్‌విండో మాజీ డైరెక్టర్ రాజేశ్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలకేంద్రంతోపాటు మాందాపూర్, దొండాయిపల్లి, అన్నారం, కేతేపల్లి, రేమద్దుల గ్రామాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు పరిచిందని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండే బీరం హర్షవర్ధన్‌రెడ్డి గెలిపిస్తే మరింత అభివబుద్ధి జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి మోస పోవద్దని, ఓటర్లు ఆలోచించి ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి కోసం కారు గుర్తుకు ఓటేద్దాం..



కొండ్రావుపల్లిలో ఎమ్మెల్యే సోదరి వీణ ప్రచారం

కోడేరు, నవంబర్ 22: కొల్లాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి గెలుపు కోసం మండలంలోని కొండ్రావుపల్లిలో ఆయన సోదరి వీణ బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడప గడపకూ తిరుగుతూ కారు గుర్తుకు ఓటేయాలని ఓటర్లను కోరారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులను చూసి సీఎం కేసీఆర్ అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సింగిల్విండో చైర్మెన్ రుక్మారెడ్డి, సర్పంచు వెంకటస్వామి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వస్తే కరెంటు కష్టాలే..



పెంట్లవెల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పెంట్లవెల్లి, నవంబర్ 22: మండలకేంద్రంతో పాటు మల్లేశ్వరం, మంచాలకట్ట, ఎంగంపల్లితండా, జటప్రోల్, కొండూరు, గోప్లాపురం, మాధవ స్వామి నగర్, శింగవరంలో బుధవారం బీఆర్ఎస్ కార్యకర్తలు ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవరర్ధన్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం చేశారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సురేందర్ గౌడ్ రాజేశ్, సర్పంచులు ఎస్‌కే ఖాజా, శ్రీనివాస్‌రెడ్డి, విజయ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే తిరిగి తెలంగాణ రాష్ట్రం అంధకారంలోకి పోతుందని ఓటర్లకు తెలిపారు. కొల్లాపూర్ నియోజకవర్గాన్ని తక్కువ సమయంలో అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డిని కారు గుర్తుపై ఓటు వేసి, వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఎంపీటీసీలు సుమలత, ఈశ్వరీకుమార్, మతీన్, విజయరామారావు, శేషేంద్రప్రసాద్, రఘునందన్ గౌడ్ రాము, నరసింహ, కురుమయ్య పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు



కొల్లాపూర్‌లో 12వ వార్డులో గులాబీ శ్రేణుల ప్రచార ర్యాలీ

కొల్లాపూర్, నవంబర్ 22: పోలింగ్‌కు గడువు సమీపిస్తుండడంతో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి గెలుపు కోసం కొల్లాపూర్ మండలంతో పాటు మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో గులాబీ దండు ప్రచారం ఊపం దకున్నది. పట్టణంలో ఒకటో వార్డులో పార్టీ ఇన్‌చార్జి పసుల సుజాత, 5వ వారుడ్లో పేపర్ పాష, 7వవార్డులో బీఆర్ఎస్ నాయకుడు బద్దుల కురుమయ్యయాదవ్,9వ వార్డులో మాజీ వైస్‌ఎంపీపీ అహ్మద్‌ఘోరీ, 11వ వార్డులోనూ,12వ వార్డులో కౌన్సిలర్ హైమావతి ఎల్లాగౌడ్, 14వ వార్డులో నరసింగరావుపల్లిలో బోగ్యం చిట్టెమ్మరవీందర్, 15వ వార్డు (చౌటబట్ల)లో కౌన్సిలర్ పాడేండ్ల సత్యం యాదవ్,16వవార్డులో ఎమ్మెల్యే బీరం మాతృమూర్తి బీరం బిచ్చమ్మ, 20వ వార్డులో పార్టీ ఇన్‌చార్జీ ఆకుతోట కిర ణ్‌కుమార్‌శెట్టి నేతృత్వంలో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం చేశారు. ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నాయకులు కట్టాశ్రీనువాసులు ఆధ్వర్యంలో మండలంలోని అంకిరావుపల్లి, నార్లాపూర్ గ్రామాల్లో ముదిరాజ్ కుటుంబాలను కలిసి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో లక్ష్మణ్, కట్టా మురళి, ఎన్మన్‌బెట్ల శ్రీనువాసులు, శేఖర్, తిరుపతయ్య, శ్రీనువాస్ నాయక్ ఉన్నారు.

**బర్రెలక్క టీం పై దాడి తగదు**

పెద్దకొత్తపల్లి మండలం వెన్నచర్లలో ప్రచారానికి వెళ్లి స్వతంత్ర అభ్యర్థి కర్నె శిరీష అలియాస్ బర్రెలక్క టీంపై మంగళవారం దాడికి పాల్పడిన సంఘటనపై కొల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్‌రెడ్డి ఖండించారు. దాడికి బీఆర్ఎస్‌కు సంబంధంలేదని, దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసు కోవాలని అధికారులను కోరారు.

# బీరం గెలుపు ఖాయం



నారాయణపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు గౌరారం వెంకట్‌రెడ్డి తదితరులు

పెద్దకొత్తపల్లి, నవంబర్ 22: కొల్లాపూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే బీరం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలే ఎన్నికల్లో గెలిపిస్తాయని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు గౌరారం వెంకటరెడ్డి అన్నారు. మండల పరిధిలోని నారాయణపల్లి, గంట్రావుపల్లి, బాచారం గ్రామాల్లో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దకొత్తపల్లి మండలానికి బీరం ముఖ్యమంత్రి కేసీఆర్ ద్వారా నిధులు మంజూరు చేయించి అభివృద్ధి చేశారని అన్నారు. గ్రామాల్లో అనారోగ్యానికి గురైన కుటుంబాలను ఆదుకొని ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎల్‌ఓసీలు మంజూరు చేయించి వైద్యం అందించారని తెలిపారు. ఎమ్మెల్యే బీరం అభివృద్ధిని చూసి గ్రామాల్లో ప్రజలు ఉత్సాహంగా ఉన్నారని ఎన్నికల్లో భారీ మెజార్టీని అందిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## బాలికల హక్కులపై అవగాహన

కొల్లాపూర్, నవంబర్ 22: బాలికలు వారి హక్కుల్లో భాగంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో జీవించడం ఎంతో ముఖ్యమని కొల్లాపూర్ ఐసీడీసీ, ఏసీడీపీఓ అనంతలక్ష్మి తెలిపారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వం బాలికల ఉన్నత పాఠశాలలో భేటీ బచావో- భేటీ పడావో కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులచే ప్రతిజ్ఞ చేయించారు. వారి హక్కులపై అవగాహన కల్పించారు. వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అంద జేశారు. కార్యక్రమంలో ఏసీడీపీవో అనంత లక్ష్మి, సూపర్ వైజర్ రత్నమాల పాల్గొన్నారు.

## మద్యం పట్టివేత : కేసు నమోదు

కోడేరు నవంబర్ 22: మండలంలోని తీగలపల్లి శివారులోని ఓ గడ్డివాములో నిల్వ ఉంచిన మద్యాన్ని జిల్లా ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ అధికారులు బుధవారం స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల సంధర్భంగా ప్రజలకు పంచటానికి ఎవరికీ తెలియకుండా గడ్డివాములో దాచారనే సమాచారం మేరకు దాడులు చేశామని అధికారులు తెలిపారు. ఏడు కాటన్లలో 336 ఐబీ విస్కీ క్వార్టర్లు లభించాయని, వాటిని కొల్లాపూర్ ఎక్సైజ్ కార్యాలయానికి తరలించామని తెలిపారు. విచారణ తర్వాత సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేస్తామని ఎక్సైజ్ సీఐ ఏడుకొండలు తెలిపారు.

# సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి



బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతున్న ఎంపీ రాములు

పెద్దకొత్తపల్లి, నవంబర్ 22: ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే ఎన్నికల్లో భారీ మెజార్టీతో ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపిస్తాయని ఎంపీ రాములు అన్నారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు నిరంతర విద్యుత్ ఇంటింటికీ మంచినీటి సౌకర్యం మరెన్నో పథకాలను ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్నారని అన్నారు. ఇతర పార్టీల నాయకులు దోపిడీ చేయడానికి ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఏ రాష్ట్రాల్లో లేని విద్య సంస్కరణలు చేపట్టి, వెయ్యి గురుకుల పాఠశాలలను నెలకొల్పి బడుగు బలహీన విద్యార్థులకు విద్యను అందించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ రాజా గౌడ్ రైతు సమితి మండల అధ్యక్షుడు నాగరాజు మాజీ సర్పంచ్ నరసింహ ప్రేమ్ రాజారావు వెంకటయ్య ఉన్నారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి

కోడేరు, నవంబర్ 22: ద్విచక్రవాహనం అదుపు తప్పి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని ఎత్తం గట్టు సమీపంలో బుధవారం చోటుచేసుకున్నది. ఆ వివరాలు.. జోగులాంబ గద్వాల జిల్లా కొండేరుకు చెందిన పెద్ద మద్దిలేటి( 40) తన వ్యక్తిగత పనులపై పెద్దకొత్తపల్లి వచ్చాడు. పనులు ముగించుకొని కోడేరు మీదుగా ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా, ఎత్తం గట్టు రోడ్డు మలుపు వద్ద వాహనం అదుపు తప్పి కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి ఇద్దరు సంతానం ఉన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కోడేరు పోలీసులు తెలిపారు.